నవతెలంగాణ
మెదక్
మంగళవారం | 24 డిసెంబర్ 2024 | www.navatelangana.com
1

కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల బోనాల పండుగ

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రభుత్వానికి నిరసనగా బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. జిల్లా అధ్యక్షులు జాలిగామ బాలకిషన్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. చాలీ చాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో గత సంవత్సరంలో దీక్షలు చేసిన సందర్భంలో ఆనాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా జరుగుతున్న దీక్ష శిబిరానికి వచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చాయ్ తాగిన సమయంలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినా ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె చేపడుతున్నామన్నారు. సమస్యలను పరిష్కరించనట్లయితే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా అధ్యక్షులు బాలకిషన్ జిల్లా ప్రధానకార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్ జిల్లా కోశాధికారి కరుణాకర్, రాష్ట్ర నాయకులు సురేందర్ జిల్లా నాయకులు వెంక రెడ్డి, మహేంద్ర చారి, కృష్ణవేణి, రాజేష్, కనకరాజ్, వరలక్ష్మి, సావిత్రి, శేఖర్, క్రాంతి కుమార్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్ : జిల్లా ఐడిఓసికి సోమవారం ఉదయం 10:57 ని.లకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఇంచార్జ్ సీపీ అకిల్ మహాజన్‌లు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. గవర్నర్ మొదట పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐడీఓసీ మొదటి అంతస్తులోని స్టేట్ ఛాంబర్‌లో తేనేటి విందును స్వీకరించి కలెక్టర్, సీపీలతో ముచ్చటించారు. అనంతరం 11:33 ని.లకు ఐడిఓసి నుంచి సిద్దిపేట రూరల్ యంపీడిఒ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) 43వ రాష్ట్ర మహాసభ కార్యస్థలికి బయలు దేరారు.

ఎస్సీ బాలికల వసతి గృహంలో బ్లాంకెట్లు పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహం సిద్దిపేటలో సికిందిలాపూర్ గ్రామానికి చెందిన గుర్రం సురేందర్ రెడ్డి 96 మంది విద్యార్థినులకు ఉలెన్ బ్లాంకెట్లు పంపిణీ చేసినట్లు హాస్టల్ వార్డెన్ చందిరి అరుణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలికాలంలో విద్యార్థులకు బ్లాంకెట్లు పంపడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా పేదలకు సహాయం చేయాలని కోరారు.

5న ఆర్‌వీఎంబీపీ క్రికెట్ టోర్నీ ప్రారంభం..

2న జట్ల పోటీల వివరాల డ్రా

నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంలోని నూతన క్రికెట్ మైదానంలో జనవరి 5న ఆర్ వీఎంబీపీ క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ క్రీడాకారులు తమ సందేహాల నివృత్తికి 8639368444, 9010197977, 9618564647, 9010838880 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఇథానాల్ పరిశ్రమల పనులను నిలిపివేయాలి

మంత్రులకు వినతిపత్రమందజేసిన గుగ్గిల్ల గ్రామస్తులు

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజాభిప్రాయాన్ని విస్మరించి పోలీస్ బందోబస్తుతో బెదిరింపులకు పాల్పడి గుగ్గిల్ల గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇథానాల్ పరిశ్రమల పనులను నిలిపివేసి అనుమతులను రద్దు చేయాలని గ్రామస్తులు మంత్రులను కోరారు. ఎన్వీ సుధా కిరణ్ అధ్వర్యంలో సోమవారం హైదారాబాద్ యందు పీవీ నరసింహ రావు వర్థంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ బండారు లక్ష్మణ్ కలిసి వినతిపత్రమందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మానవ మనుగడకు ముప్పుగా వాటిల్లనున్న ఇథానాల్ పరిశ్రమలను రద్దు చేయాలని మంత్రులకు వేడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో గణిత టాలెంట్ టెస్టు

నవతెలంగాణ - కొమురవెల్లి



కొమురవెళ్ళి మండల కేంద్రం లోని మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాల గణిత టాలెంట్ టెస్టును నిర్వహించారు. సోమవారం మండలం లోని 13 ప్రాథమిక పాఠశాలల 5వ తరగతి విద్యార్థులకు ఈ టెస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి స్థానిక కొమురవెళ్ళి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని బూరుగు సాహితి, రెండో బహుమతి ఎంపిపిఎస్ మర్రి ముచ్చాల విద్యార్థిని సిహెచ్ కావ్య, తృతీయ బహుమతి ఎంపిపిఎస్ కొమరవెల్లి విద్యార్థిని జె.నిహారిక విజేతలుగా నిలిచారు. వీరికి మండల విద్యాశాఖ అధికారి బి రమేష్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ కొమురవెల్లి ప్రధానోపాధ్యాయురాలు పి.మంజుల ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య




నవతెలంగాణ-వెల్దుర్తి : అప్పుల బాధ భరించలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని రామాయపల్లి గ్రామానికి చెందిన రైతు బత్తుల రాజు తన వ్యవసాయ పొలం వద్ద రెండు బోర్లు వేసి అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చే మార్గం లేక ఆదివారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

సంగాయిపేటలో విద్యుత్ ఘాతంతో రైతు మృతి



నవతెలంగాణ -కొల్చారం : విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజు వైర్ వేయడానికి జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్‌పై రైతు పడడంతో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం సంగాయిపేట గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగింది. మృతుని బంధువుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ముకిరే మల్లయ్య (60) తన వ్యవసాయ పొలం వద్ద వరి నారుకు నీరు పారించడానికి వెళ్లగా ఒక ఫేజులో కరెంటు రాకపోవడంతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి చూస్తుండగా ఫీజు వైరు పోవడంతో ఏ బి స్విచ్ జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్‌పై పడిపోయాడు. దీంతో విద్యుత్ ఘాతానికి గురైన మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సత్యమ్మ కుమారుడు నరసింహులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ పాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో కొండపోచమ్మ కాలువ కూలి మృతి



నవతెలంగాణ-రాయపోల్ : ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో కొండపోచమ్మ కాలువ నిర్మాణ కూలి మృతి చెందిన సంఘటన మండలంలోని వీరానగర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వినుకొండ గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఈర్ల కోటి, ఈర్ల అంజిబాబు (19) మండలంలోని వీరానగర్ గ్రామంలో కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులలో సెంట్రింగ్ కూలీలుగా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం కాంక్రీట్‌ను ఖాళీ చేసే సందర్భంలో ఎల్ టీ 3 లైన్ 11 కెవి విద్యుత్ తీగ కాంక్రీట్ వాహనానికి తగిలింది. అదే సమయంలో అంజిబాబు వాహనాన్ని తాకడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ అంజిబాబు మృతి చెందాడు. మృతుడి సోదరుడు ఈర్ల కోటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కృష్ణంరాజు తెలిపారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

- సుమారు రూ.18 లక్షల విలువ గల 24తులాల బంగారం, టీవీ స్వాధీనం
- నిందితుడిపై ఇప్పటికే పలు స్టేషన్లలో 30 కేసులు..
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసినట్టు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలం జన్నారం గ్రామానికి చెందినముద్దంగి భీమేష్ హైదరాబాద్‌లోని నాంపల్లి లేబర్ అడ్డాలో నివసిస్తూ కులీ పని చేసేవాడు. కాగా అతడు కొన్నేండ్లుగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్‌గా చేసుకొని రాత్రి పూట నేరాలకు పాల్పడుతున్నాడు. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాది స్తూ జల్సాలు చేస్తున్నాడు. ఇదే క్రమంలో అతడు మార్చినెలలో రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెండు ఇళ్ళలో, అక్టోబర్ నెలలో హయత్‌నగర్ పీఎస్



రాచకొండ కమిషనరేట్ పరిధిలోని రెండు ఇళ్ళలో, నవంబర్ నెలలో అమీన్‌పూర్ పీఎస్ పరిధిలోని ఏడు ఇండ్లలో తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడ్డాడు. బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు చోరీ చేశాడు. కాగా ఆదివారం సాయంత్రం అమీన్‌పూర్, బీఎస్ఆర్ కాలనీలో అతడు అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. దాంతో అతడు చేసిన దొంగతనాలు గురించి ఒప్పుకున్నట్టు ఎస్పీ తెలిపారు. అతడిపై గతంలో వివిధ పోలీస్‌స్టేషన్లలో మొత్తం 30 కేసులు ఉన్నాయన్నారు. దాంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తున్నట్టు ఎస్పీ తెలిపారు. కాగా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాలతో పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, అమీన్ పూర్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పర్యవేక్షణలో సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్, అమీన్‌పూర్ ఎస్ఐ విజయ్ రావ్, హెడ్ కానిస్టేబుల్ రేక్యా, కానిస్టేబుళ్ల అన్వర్, శశి, సలీం, ప్రశాంత్, ప్రేం సింగ్ సిబ్బందితో టీంను ఫామ్ చేసి అంతర్ జిల్లా నేరస్థుడిని పట్టుకు న్నారు. నిందితడి వద్ద నుంచి నేర సొత్తును రికవరీ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, అమీన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్, అమీన్‌పూర్ ఎస్ఐ విజయ్‌రావ్, సీసీఎస్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ అంతర్ జిల్లా దొంగను పట్టుకొన్న మొత్తం టీంను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు.



గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని జిల్లల్లగడ్డ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. డైట్ చార్జీలు పెంచిన తరువాత విద్యార్థులకు అందిస్తున్న మెనూ పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని వార్డెన్‌కు సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలలో బుష్ క్లియరెన్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్ వాటర్ ప్లాంట్ పరిశీలించి ట్యాంక్‌లు శుద్ధి చేయాలన్నారు. పాఠశాల గ్రౌండ్‌లో ఉపయోగపడే మొక్కలు నాటాలని మునగ, జామ, మామిడి కూరగాయలు తదితర మొక్కలు నాటాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ కెడం లింగమూర్తి, అధికారులు ఉన్నారు.

గీతం పాలక మండలి సభ్యులుగా ఇద్దరు మహిళా నాయకులు

స్వాగతించిన గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్

నవతెలంగాణ-పటాన్‌చెరు



గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) పాలక మండలి (గవర్నింగ్ బాడీ) సభ్యులుగా ఇద్దరు ప్రముఖ మహిళా నాయకులు జస్టిస్ కె.విజయలక్ష్మి, పద్మజ చుండూరు చేరినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రక టనలో వెల్లడించారు. ఈ వ్యూహాత్మక చర్య విశ్వవిద్యాలయం యొక్క వైవిధ్యం, మహిళా ప్రాతినిధ్యం, దాని నాయకత్వ నిర్మాణంలో చేర్చడం పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది.జస్టిస్ కె.విజయ లక్ష్మి ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ కె.విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకో ర్టులలో న్యాయ మూర్తిగా పనిచేసిన అనుభవంతో గీతం పాలక మండలిలో చేరారు. ఆమె విశిష్టమైన కెరీర్‌లో రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వ న్యాయవాదిగా కూడా సేవలందించారు. మధ్యవర్తిత్వ వ్యవహా రాల్లో నిపుణురాలిగా ప్రసిద్ధి చెందిన జస్టిస్ లక్ష్మి, తన న్యాయపరమైన చతురతతో విశ్వవిద్యా లయ పాలనను గణనీయంగా మెరుగుపరచగలరని అభిలాషిస్తున్నారు. పద్మజ చుండూరు ఫైనాన్షియల్ సర్వీసెస్ నిపుణురాలు. మనదేశంతో పాటు అమెరికాలో కూడా ఆర్థిక సేవల రంగంలో 37 ఏళ్లకు పైగా విస్తృత అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎస్ఎస్ డీఎల్, ఇండియన్ బ్యాంక్ వంటి గౌరవప్రదమైన సంస్థలలో క్రియాశీల భూమిక పోషించడంతో పాటు, ఆర్థిక వ్యవహారాలలో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. డిజిటల్ బ్యాంకింగ్, కార్పొరేట్ గవర్నెన్స్, నాయకత్వంలో ఆమె లోతైన నైపుణ్యం గీతంకు అమూల్యమైనది. జస్టిస్ లక్ష్మి, పద్మజలను పాలక మండలిలో చేర్చుకోవడం గీతం కమ్యూనిటీకి సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తోంది. వారి నాయ కత్వం, అంతర్దృష్టులు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిని వారి సంబంధిత రంగాలలో రాణించేలా ప్రేరేపిస్తాయని భావిస్తున్నారు. గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త సభ్య లకు గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ ఘనస్వాగతం పలికారు. 'జస్టిస్ లక్ష్మి, పద్మజలు బోర్డులో ఉండటం గౌరవంగా భావి స్తున్నాం. వారి ఉనికి నిస్సందేహంగా మా విశ్వవిద్యాలయం యొక్క నిర్ణయాత్మక ప్రక్రియను సుసంపన్నం చేస్తుంది. ప్రపంచ స్థాయి విద్యను అందించే మా మిషన్ కు దోహదం చేస్తుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. విభిన్న దృక్కోణాలకు విలువనిచ్చే సమ్మిళిత వాతావ రణాన్ని గీతం పెంపొందిస్తున్నందున, ఈ విశిష్ట నాయకుల చేరిక శ్రేష్ఠత వైపు దాని ప్రయాణంలో ఒక మైలురాయిని సూచిస్తోంది.

గిట్టుబాటు ధర నిర్ణయించుకునే హక్కు రైతుకే ఉండాలి

నవతెలంగాణ-గుమ్మడిదల



భూతల్లిని నమ్ముకున్న రైతన్నకు ప్రభుత్వాలు వ్యవసాయ సకల సౌకర్యాలను కల్పించాలని.. అలాగే ప్రతీ పంటకు గిట్టుబాటు ధరను నిర్ణయించుకునే హక్కును రైతుకే కల్పించాలని గుమ్మడిదల గ్రామస్తులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు మంద బలరాంరెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతుబంధుగా పేరుతెచ్చుకున్న చరణ్‌సింగ్ కిసాన్ దివాస్ చిత్రపటానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలు, వారి సాధక బాధకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే పత్రికలు ఎప్పుడూ రైతుపక్షాన ఉంటూ వాస్తవాలను సమాజానికి తెలియజేస్తాయన్నారు. కొంతమంది రైతు సంఘాల నాయకులు పత్రికలు రైతుకు ప్రధాన శత్రువులంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సబబు కాదన్నారు. వెంటనే పత్రిక రంగం పై మాట్లాడిన మాటల్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఎంపీడీవో ఉమాదేవి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతులు పడుతున్న కష్టం వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా పంట పొలాల వద్దకు రోడ్లు వేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించింద న్నారు. అవసరం ఉన్న రైతులంతా కలిసి వినతిపత్రం అంద జేసిన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంజూరి చేయి స్తామన్నారు. తహసీల్దార్ గంగాభవాని మాట్లాడుతూ.. జైకిసాన్ జైజవాన్ నినాదంతో ఒకవైపు దేశ రక్షణలో సైనిక ులు పనిచేస్తుంటే మరొకవైపు దేశానికి రైతన్న అన్నం పెడుతున్నారని కొనియాడారు. అనంతరం పలువురు రైతులను శాలువా మెమెంటో, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు పోర్చుగారి మోహన్ రెడ్డి, మాజీ రైతు సంఘం అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు బీఆర్ఎస్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్, మండల పరపతి సంఘం అధ్యక్షులు నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

నవతెలంగాణ-కొండాపూర్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధనాలను ప్రతీ ఒక్కరూ ప్రతిఘటించాలని సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గోపులారంలో ఇంటింట సీపీఐ(ఎం) విరాళాల కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న కార్మిక హక్కులను.. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడల్‌గా కేంద్ర ప్రభుత్వం మార్చిం దన్నారు. వేతనాలు, హక్కుల కోసం పోరాడకుండా కార్మిక వర్గాన్ని బానిస లోనికి నెట్టేందుకు కేంద్రం పని చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు వర్తింపజే యాలన్నారు. కార్మిక, ఉద్యోగ, ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిత్యం పోరాటాలు చేస్తున్నదన్నారు. కాబట్టి ప్రజలు కూడా సీపీఐ(ఎం)కు అండగా నిలిచి.. జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. అలాగే మహాసభల కోసం విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాబురావు, రమేష్, బిక్షపతి, రవి,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

12వ వార్డు కౌన్సిలర్ నాగరాజు

నవతెలంగాణ-జోగిపేట



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలని అందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక వార్డులో మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. సర్వే చేస్తున్న ప్రక్రియను నాగరాజు పరిశీలించి మాటాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరీ చేసేందుకు సర్వే చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్వే ఇన్చార్జ్ గోపాల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మానవీయ విలువలతో అందరూ బాగుండాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రేమ ఆప్యాయతలతో అందరూ బాగుండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని సోమవారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అందరూ బాగుండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుందని, భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తామన్నారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలని అధికారులకు సూచించారు. మత విశ్వాసం ఏసు ప్రభువు ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నామన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని, ఆ ప్రభువును వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు చిత్తరి పద్మ, క్రిస్టియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చర్చి వందేళ్ళ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది

- మాజీ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ చర్చి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పేరు పేరునా ప్రతి ఒక్కరికి క్రిస్మమస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేళ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతోందని ఆయన అన్నారు. కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. ఈ చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్ల్స్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించగా, 1924 డిసెంబర్ 25న పూర్తయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మెదక్ ప్రాంతంలో 1914లో తీవ్ర కరువు ఉండేదని ప్రజలు ఆకలితో అలమటించేవారన్నారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించాడు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించాడు. అలా వారి చేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చాడని పేర్కొన్నారు. చారిత్రాకమైన ఈ చర్చి మన మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఎంతో గర్వకారణమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేసారు? ఎంత బాగా చూసుకున్నారో మీ అందరికి తెలుసన్నారు. క్రిస్టమస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారన్నారు. క్రిస్మస్‌ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

ఫార్మారంగాలతో ముడిపడిన మానవాళి అవసరాలు

బివిఆర్ఐటిలో అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-నర్సాపూర్


నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఫార్మస్యూటికల్, హెల్త్ కేర్ సిస్టమ్స్‌పై ఈ నెల 23, 24 తేదీలలో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జపాన్‌కు చెందిన కూమంటో యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ తాకాసి వాటానాబి, సాగ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యుకిమో నగానోలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా టెక్నాలజీ ఇంజనీరింగ్ టెక్నాలజీ వల్ల మానవాళి వృద్ధి చెందుతుందన్నారు. మానవాళి అవసరాలు అన్ని ఫార్మారంగాలతో ముడిపడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఫార్మా రంగంలో విశిష్ట పరిశోధనలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. బి.వి.ఆర్.ఐటి కళాశాలకు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, మేనేజర్ బాపిరాజు, అసిస్టెంట్ మేనేజర్ అశోక్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





సామాజిక తనిఖీలో బయటపడిన అవినీతి

నవతెలంగాణ-టేక్మాల్



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో తవ్వేకొద్దీ అవినీతి బయటకు వస్తుంది. టేక్మాల్ మండల పరిధిలో 2003-2004 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులలో జరిగిన అవకతవకలలో సామాజిక తనిఖీ నిర్వహించి గత మూడు రోజుల నుంచి జిల్లా రిసోర్స్ పర్సన్లు గ్రామాలలో తిరిగి జరిగిన పనులను అంచనా వేసి కొలతలు తీసుకొని వాటి అంచనాలను వెలకట్టారు. మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలలో, జరిగిన అవినీతిని బయట పెట్టడం కోసం సామాజిక తనిఖీ బహిరంగ సమావేశాన్ని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ పిడి రంగాచార్యులు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఉపాధి హామీలు మొక్కలు నాటితే వాటిలో 1/3 వంతు కూడా బతికించుకోలేకపోయారన్నారు. కానీ నాటిన మొక్కలకు మొత్తానికి డబ్బులు చెల్లించి మాస్టర్‌లు చూపించారని రికార్డులు చూపించి డబ్బులు డ్రా చేసుకున్నారు మాస్టర్లలో హాజరు పట్టికలలో చనిపోయిన వారి పేర్లు, వృద్ధాప్య పింఛన్లు వచ్చే వారి పేర్లు, ఆశ వర్కర్ల పేర్లు నమోదు చేసుకొని డబ్బులను డ్రా చేసుకొని అవినీతికి పాల్పడ్డట్లు నిరూపణ అయింది. ఇవి క్షేత్ర సహాయకులతో సహ టెక్నికల్ అసిస్టెంట్లు ఏపీఓ అందరికీ తెలిసే ఈ అవినీతి చేశారని రుజువైంది. బర్లషెడ్లు, గొర్ల షెడ్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తూ ఇందులో కూడా అవినీతి జరిగింది. పశు వైద్యాధికారి సంతకం లేకుండానే షెడ్లు మంజూరి చేసి డబ్బులు డ్రా చేశారన్నారు. వంద రోజులు పని దినాలు అయిపోయినా కూలీలను కూడా తిరిగి పనుల్లోకి తీసుకొని డబ్బులు డ్రా చేసుకున్నారు. మండల పరిధిలోని అచ్చన్నపల్లి, వేల్పుగొండ, ఎల్లుపేట, కమ్మరి కథ, సూరంపల్లి, బోడగట్, తంపులూరు, బోడపల్లి, దాదాయిపల్లి, పాల్వంచ, గన్నారం, కోరంపల్లి, ఏలకుర్తి, గ్రామాలలో, అవినీతి వెలుగులోకి వచ్చిందని, ప్రతి గ్రామ పంచాయతీలు ఫీల్డ్ అసిస్టెంట్లో పరిధిని లక్షల్లో అవినీతి జరిగినట్లు రుజువైందన్నారు. వీటిని రికవరీతో పాటు కేసులు పెట్టి, శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అడిషనల్ పీడీ రంగాచారి అన్నారు. ఈయన వెంట జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి, హెచ్ ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి జ్యోతి, ఎమ్మార్పీ రవి, ఎంపీడీవో విటల్, ఎంపీఈఓ రియాజుద్దీన్, ఏవో పౌలు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
మంగళవారం | 24 డిసెంబర్ 2024 | www.navatelangana.com

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయించడంతోపాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం డివిజన్ పరిధిలోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీలలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించి చాలా ఏళ్ల గడిచిపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన.. త్వరలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపడతామన్నారు. అభివృద్ధిలో ప్రజలందరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



పట్టణంలోని తవ్వక్కల్ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్లెం చంద్రయ్య కూతురి వివాహ వేడుక సోమవారం జరిగింది. ఈ వేడుకలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మాజీ ఆత్మ చైర్మెన్ విజయ్ కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండలా ధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్, మాజీ సర్పంచ్ జగదీష్, నాయకులు గణేష్, ఇబ్రహీం, చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

త్రివిధ దళాలలో అగ్నివీర్ ఉద్యోగాలకు జిల్లాలోని నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఈ ఉద్యోగాలకు 2005 జనవరి 1 నుంచి 2008 జూలై 1వ తేదీ మధ్యలో జన్మించిన వారు అర్హులన్నారు. స్త్రీ/ పురుషులు అవివాహితులై ఉండాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుండి జనవరి 27వ తేదీ వరకు అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్లైన్లో మార్చి 22వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు, ఆన్లైన్ దరఖాస్తులకు https:/agnipathvayu.cdca.in/.వెబ్సైట్‌ల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-కొండాపూర్

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా ఎంపికైన కొండాపూర్ డిప్యూటీ తహసీల్దార్ మర్రి ప్రదీప్‌ను మండల రెవెన్యూ ఉద్యోగులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రతీ రెవెన్యూ ఉద్యోగి సంక్షేమం కోసం పనిచేస్తానని, భూభారతి చట్టం రైతుల సమస్యలకు సంజీవనిల పనిచేస్తుందని గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులను ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ ఉద్యోగులంతా ఐక్యంగా పనిచేసి రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావడం కోసం పని చేస్తాన న్నారు. ప్రతి ఉద్యోగి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి సార్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహాదేవ్, సర్వేయర్ సిద్దులు, రమేష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పుట్టినరోజు సందర్భంగా పరీక్షా ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు 'పట్లోళ్ల ప్రవీణ్ అన్న యువసేన' ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లను సోమవారం అంద జేశారు. ఈ సందర్భంగా యువసేన నాయకులు మాట్లాడుతూ.. పట్లోళ్ల ప్రవీణ్ అన్న యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆంటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, ఇన్చార్జి హెచ్ఎం త్రినాథ్ రావు, ఉపాధ్యాయులు అశోక్, రమేష్ కుమార్, చంద్రశేఖర్, రాములు, సుభద్ర దేవి, రజిత, కాంగ్రెస్ నాయకులు మోదిని సత్యనారాయణ (రాజు), యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శివాలయం కోసం తహసీల్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి సంబంధించి సర్వే చేయాలని.. భూములను రక్షించాలని కోరుతూ స్థానికులు జిన్నారం తహసిల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శివాలయ భూములను పరిరక్షించాలని, భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అధికారుల మొండి వైఖరి నశించాలని నేతలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ప్రతాప్ రెడ్డి , బు రెడ్డి గారి రాజేందర్ రెడ్డి, గొర్ల శ్రీనివాస్ యాదవ్,రాజిరెడ్డి సుధాకర్ , మహేందర్ గౌడ్ యాదిరెడ్డి, రంగారెడ్డి, వెంకటేష్, రాజు, వీరస్వామి, బిక్షపతి, పల్నాటి శ్రీనివాస్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



సెయింట్ ఆన్స్ పాఠశాలలో సెమీ క్రిస్టమస్ సంబరాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ పక్కన గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో సెమీ క్రిస్టమస్ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి రెవరెండ్ ఫాదర్ జోసెఫ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ జోసెఫ్ తమ అపూర్వమైన ఆశీర్వచనాలు అందించారు. పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రీస్తు జననానికి సంబంధించిన దృశ్య నాటిక, పలు నృత్యాలు అందర్నీ ఆకర్షించాయి. పాఠశాల కరస్పాండెంట్ కే.అంథోని రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ శాంతి ప్రేమ సంతోషానికి చిహ్నమని, ఈ పండుగ అందరి జీవితాల్లో సంబరాలు తీసుకురావాలని రాబోయే నూతన సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రభువును వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఇళ్ల స్థలాల కోసం వినతి

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని శివనగర్ గ్రామపంచాయతీ కేంద్రంలో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, మండలాధ్యక్షులు కొత్తకాపు జగన్‌రెడ్డి నేతృత్వంలో స్థానికులు తహసీల్దార్ బిక్షపతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. గత 20 ఏండ్ల కిందట తోళ్ల కార్ఖానాలకు సంబంధించి కొందరికి భూములు కేటాయించారని.. అందులో కొందరు మాత్రమే వాటిని సద్వినియోగం చేసుకున్నారన్నారు. మిగతా ఖాళీగా ఉన్న భూములను స్థానిక నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మరి కృష్ణ, శివనగర్ బీజేపీ బూత్ అధ్యక్షులు వినోద్, మండల ప్రధాన కార్యదర్శి రాజు, కె .వెంకటేష్ రామచందర్ లు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, అర్జీలు, ప్రజా వినతులను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (స్థానిక సంస్థలు), డీపీఓ సాయిబాబా, డీఆర్ఓ పద్మజ రాణితో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 68 దరఖాస్తులు రాగా.. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు



ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు.

లబ్దిదారుల గుర్తింపు పారదర్శకంగా చేయాలి..

ఇందిరమ్మ ఇల్లు పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డుల్లో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈ సందర్భంగా, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్‌లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్టీ ఏర్పాటును నిరసిస్తూ రాస్తారోకో

నవతెలంగాణ-గుమ్మడిదల



జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని రైతు సంఘం వద్దకు వచ్చిన రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయ కులు అఖిలపక్ష ఆధ్వర్యంలో గుమ్మడిదల మున్సిపాల్టీ ఏర్పాటును నిరసిస్తూ ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. గుమ్మడిదలను పంచాయతీలుగానే ఉండనివ్వాలని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని.. కూలీనాలి చేసుకొని జీవనోపాధి గడుపుతున్న ప్రజల నడ్డి విరగడానికి రాష్ట్ర ప్రభుత్వం గుమ్మడిదలను మున్సిపాల్టీగా ఏర్పాటు చేస్తున్నదని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాలోచన చేసి మున్సిపాల్టీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

ఎంపీ సురేష్ షెట్కార్

నవతెలంగాణ-జహీరాబాద్

బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎంపీ సురేష్ షెట్కార్ డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. ఏ రాజ్యాంగం పైన అయితే ప్రమాణం చేసి పదవిని చేపట్టారో.. ఆ రాజ్యాంగ నిర్మాతనే కించపరుస్తూ పార్లమెంట్‌లో అమిత్ షా వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతీ ఒక్కరు తిప్పి కొట్టాలని విజ్ఞప్తి



చేశారు. ఈ సమావేశంలో టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, మహంకాల్ సుభాష్ గుప్తా శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ రషీద్, రామలింగారెడ్డి, మక్షుద్ నరసింహారెడ్డి, అక్బర్, చంద్రశేఖర్, సమీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేస్తాం

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేస్తామని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల జిల్లా భవనాన్ని సోమవారం సందర్శించి.. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ముందుగా ఎమ్మెల్యేకు విశ్రాంత ఉద్యోగులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన గెలుపునకు కృషి చేసిన వారందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానన్నారు. సంఘ భవనం పైన అంతస్తు వేసుకోవడానికి కూడా తన సహకారం ఉంటుందన్నారు. వారు పోగు చేసి ఖర్చు చేసిన డబ్బులు కూడా ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. వారి అవసరాలకు కొంత డబ్బును కూడా ఇవ్వడానికి తనవంతు కృషి చేస్తానని.. వారి



సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి అయినా ఇచ్చిన హామీలు మాత్రం అమలు కావడం లేదని.. ప్రజల పక్షాన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్‌లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జీవి శ్రీనివాస్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి చంద్రశేఖర్ స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాటాడుతూ.. మండల ప్రజానీకానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనున్న క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. హద్నూర్‌లో నవభారత్ పాఠశాలలో హెచ్ఎం రవి, గ్రామ యువకుడు ప్రణీత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సెమీ క్రిస్మస్ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నేతలు కాంగ్రెస్



పార్టీ మండల అధ్యక్షులు బి. శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మెటల్ కుంట తిరుపతిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ పీటర్ రాజు, క్రిస్టియన్ యువకులు శేఖర్, చిన్న, సామేల్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని స్థానికశాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవరెండ్ ఫాదర్ ఇన్నారెడ్డి , రెవరెండ్ ఫాదర్ జోసెఫ్, సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ.పాపులమ్మ సలోమోన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ యల్.ప్రదీప్ కుమార్,అడ్మినిస్ట్రేషన్ హెడ్.ఈ.జయబాల రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఈ.విజయకుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.అరుణారెడ్డి, సెయింట్ ఆంథోనీస్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ.జ్యోతిరెడ్డిలు హాజరై క్రిస్మస్ క్రిబ్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ ఈ.విజయకుమార్ జీసస్ క్రీస్తు గురించి చక్కగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో దర్జాగా నిర్మాణాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వ భూమిలో దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా అధికారులకు కనిపించడం లేదా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలన అధికారి పరమేశం కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు మండలం పాటి గ్రామ సర్వేనెంబర్ 193, 193/5 లో గల లావని పట్టా, అసైన్డ్ భూమి 2.6 ఎకరాల భూమి 193లో అసైన్డ్, ప్రభుత్వ భూమి సుమారు 2 ఎకరాల భూమిని మిర్చి డెవలపర్, విన్సిటి ఆర్ఎస్ఆర్ అనే నిర్మాణ సంస్థలు 247 విల్లాలు.. ఒక్కొక విల్ల 3 నుంచి 4 కోట్లు, 155 అపార్ట్ మెంట్లు ఒక్కొకటి రూ. 80 లక్షలతో అమ్మకానికి పెట్టి నిర్మిస్తున్నారన్నారు. అందులో 15 శాతం ప్రభుత్వ భూమి ఉందన్నారు. అమాయక కొనుగోలు



దారులు కోట్లల్లో మోసపోయి అప్పుల బారిన పడే అవకాశం ఉందన్నారు. సుమారు 3.5 ఎకరాల భూమి రూ.40 కోట్ల ప్రభుత్వ ఆస్తి కబ్జాతో బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం చేపట్టిన మిర్చి డెవలపర్ అధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆస్తులను కాపాడడంతోపాటు మిర్చి డెవలపర్ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాజిపల్లిలో ఉచిత సేవల శిబిరం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజీపల్లి పారిశ్రామిక పంచాయతీ ప్రాంతంలో గత రెండ్రోజులపాటు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ దండే రమాకాంత్ నేతృత్వంలో నిర్వహించిన ఉచిత ఆన్లైన్ సర్వీస్ సపోర్ట్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గడపగడపకు ఉచిత ఆన్లైన్ సేవలకు సంబంధించి కార్యక్రమాలు నిర్వహించారంటూ రమాకాంత్‌ను పలువురు ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల ఆర్కే ఫౌండేషన్ ను అభినందించారు. మొత్తం 210 మంది ఉచిత ఆన్లైన్ సర్వీస్ సపోర్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్నారని కాజిపల్లి జీఎంఆర్ జర్నలిస్ట్ కాలనీలో ఈ



కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించనున్నట్టు రమాకాంత్ తెలిపారు. కాజిపల్లి గండిగూడెం గండి చెరువు ఎఫ్‌టిఎల్ తగ్గింపు అంశంపై ప్రజావా ణిలో ఫిర్యాదు చేశామని ఇరిగేషన్ అధికారులు పరిశీలనకు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు

- తరంగణి మేళాలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలు పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యారంగంలో మెలుకువలు నేర్పిస్తున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఐసీడీఎస్ మరియు అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉపాధ్యాయుల కోసం పటాన్‌చెరు పట్టణంలోని అంగన్వాడి కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్య తరంగణి టీచర్స్ మేలాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఏర్పాటు చేసిన నృత్య రూపకాలు, కథలు చెప్పడం, అక్షరాస్యత కృత్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పూర్వ శిశు విద్యార్థులకు ప్రాథమిక విద్యను అందించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సేవలు అందించడంలో అంగ



న్వాడీలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రతీ సంవత్సరం తరంగిణి కార్యక్రమం పేరుతో అంగన్వాడి ఉపాధ్యాయులకు నూతన విద్యా విధానం మేలుకోవాలని నేర్పించడంలో అజీజ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ అందిస్తున్న సేవల పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఐసీడీఎస్ జిల్లా అధి కారి లలిత కుమారి, సీడీపీవోలు జైరామ్ నాయక్, చంద్రక ళ, సూపర్‌వైజర్లు,అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను తొలగించాలి

ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట మహిళల ధర్నా

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటతోపాటు గ్రామాల్లో గల మద్యం బెల్టు షాపులపై చర్యలు తీసుకొని.. వాటిని తొలగించాలని మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై సందీప్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ.. జోగిపేట పట్టణంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులతో అనేక మంది జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకొని మద్యం విక్రయాలు బంద్ చేయించాలని కోరారు. కల్తీ మద్యంతో ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండలం



మాల మహానాడు అధ్యక్షులు బహుజన ప్రసాద్, పట్టణ అధ్యక్షులు పెండ గోపాల్, పుల్కల్ మండలం నాయకులు యాదయ్య, సటికే రాజు , ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జంగం మహేష్, చెట్టయ్య ప్రశాంత్, దాసరి దుర్గయ్య, పోచయ్య, దివ్య శ్రీలత, సుశీల,అజయ్, మంజుల, నిర్మల, రత్నకళ తదితరులు పాల్గొన్నారు....

వార్డుల్లోని నీటి సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి 11, 12 వార్డుల్లో నీటి సమస్య పరిష్కరించాలని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజినీర్, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపాల్టీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి 11, 12 వార్డు అనంతరెడ్డి కాలనీ, సాయిరామ్ బాలాజీ కాలనీ, రెడ్డి కాలనీ, ఓల్డ్ విలేజ్ వీకర్ సెక్షన్ కాలనీ, కోట్లపూర్ రోడ్డుతో పాటు సంగారెడ్డి మున్సిపాల్టీలోని పలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా నీటి సరఫరాలో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. దాంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే మిషన్ భగీరథ నీటి సరఫరాలో గల ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గడ్డం పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి, పోతిరెడ్డి పల్లి యువకులు శ్రీకాంత్, రమేష్, మల్లేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని హరిదస్పూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ యేసుమని ఆధ్వర్యంలో చిన్నారులు ఈ



వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల ప్రాధాన్యతను యేసుమని వివరించారు. అనంతరం శాంటాక్లాస్ తాత పిల్లలకు చాక్‌లెట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్, స్కూల్ ఉపాధ్యా యులు అనిత, మురళి పాల్గొన్నారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

రాజ్యాంగ పరిరక్షణ సమితి చైర్మెన్ బీరయ్య యాదవ్

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి చైర్మెన్ బీరయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి.. అనం తరం కలెక్టర్ క్రాంతి వల్లూరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి.రామారావు, ఎంబిటి నాయకులు అన్వర్, మహిముద్ అలీ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షు లు, బి.అశోక్ కుమార్ బంజారా సంఘం ఉమ్మడి జిల్లా అధ్య క్షులు జైపాల్ నాయక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు అతిమేల మాణిక్యం, అశోక్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్, పల్లె సంజీ వయ్య, మందుల వరలక్ష్మీ, అరుణ,పోలీస్ రామ చంద్రయ్య లు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, రాజ్యాంగాన్ని, ప్రజా స్వామ్యాన్ని ఖూని చేసే విధంగా మాట్లాడిన అమిత్ షాను వెంటనే కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. ఆయ న్ను బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని.. ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర పతికి, కేంద్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ ద్వారా కోర డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీకా ంత్ నాయక్, సురేష్, డాక్టర్ ప్రభుదాస్, శుభాష్ నాయక్, గంగేరి శ్రీనివాస్, బాలరాజ్, మొగులయ్య, రాహుల్, నాగ రాజు, ఉదయ్, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఏడుపాయాలలో సీఎం పర్యటన ఏర్పాట్లలో ఎమ్మెల్యే రోహిత్ రావు

నవతెలంగాణ-పాపన్నపేట



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ నెల 25వ తేదిన మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి, పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బారికెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి, దేవాదాయ కమీషనర్ శ్రీధర్ బాబు, జాయింట్ కమీషనర్ రామకృష్ణ, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, నరేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్అప్ప, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
మంగళవారం | 24 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-మెదక్ టౌన్



ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మాయ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబుతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే రూ.30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు. .

హరీష్ రావుకు ధనుర్మాస మహెూత్సవ ఆహ్వాన పత్రిక

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శ్రీ గోదరంగస్వామి వారి ధనుర్మాస మహెూత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలకు ఆలయ కమిటి అధ్యక్షులు కంచి మధుసూదన్ అందజేశారు. అదే విధంగా జనవరి 10 న శుక్రవారం రోజు ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనంకు రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆంఎఫ్ చెక్కులను అందజేసిన ఆవుల రాజు రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కొల్చారం, చిలిపిచెడు మండలాలకు చెందిన లబ్దిదారులకు రూ.3.86 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్, కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

కిసాన్ అగ్రి ట్రేడర్స్‌ను ప్రారంభించిన నర్సారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలో కిసాన్ అగ్రి ట్రేడర్స్‌ను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, రఘుపతి, మండల సీనియర్ నాయకులు జింక మల్లేశం ముదిరాజ్, పెంటాగౌడ్,ఉమర్, దుర్గం నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘం కార్యాలయంలో క్రిస్మస్ పండగ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సోమవారం క్రైస్తవ సంఘాల కోరిక మేరకు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి సమక్షంలో పురపాలక సంఘ ఆవరణలో క్రిస్టమస్ పండగ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలతో పురపాలక కార్యాలయ ఆవరణలో ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, సిద్ధిరాములు గౌడ్, ఉమర్, పెంటాగౌడ్, రేకల కృష్ణ గౌడ్, సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు,క్రైస్తవ మత పెద్దలు మోజెస్, శామ్యూల్,శ్యామ్ రావు,లాజర్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని తల్పంచ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులను ఉద్దేశించి అధ్యక్షులు దుబ్బాక సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అందరికీ రుణపడి ఉంటానన్నారు. కమిటీ అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. చదువు ద్వారానే ఈ సమాజాన్ని మారుస్తామని అంబేద్కర్ చెప్పారని ఆయన బాటలో నడవడం కోసం అందరు కృషి చేయాలన్నారు. గౌరవాధ్యక్షులుగా. ఎరుకల బాబు, అధ్యక్షులుగా. దుబ్బగల సుధాకర్, ఉపాధ్యక్షుడిగా. సర్దన కృష్ణ, కార్యదర్శిగా. బూర్ల శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా. ఎర్ర సంజీవులు , కోశాధికారిగా. సర్దన విట్టల్‌ను ఎన్నుకున్నారు.

14వ రోజు కొనసాగిన సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ-నార్సింగి

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా కలెక్టరేట్‌లో చేస్తున్న సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకుంది. సోమవారం జరిగిన సమ్మెలో నార్సింగి మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొని తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లు అన్నింటినీ నెరవేర్చాలని, తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, శాంతి కుమార్, రమేష్, గిరిజ, సరిత, సోని, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చాయ్ బిస్కెట్లతోనే సర్దుకు పోవాలా?

- కేవీకే సిబ్బందిపై అధికారుల అసహనం
- ఉపరాష్ట్రపతి ఏర్పాట్లు చూస్తున్న అధికారులకు భోజనం కరువు

నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 25వ తేదిన ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు చూస్తున్న అధికారులకు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా ఉపరాష్ట్రపతి కార్యక్రమం ఉంటుందని తెలియడంతో జిల్లా అధికారులు కృషి విజ్ఞాన కేంద్రానికి శాఖల వారీగా ఏర్పాట్లను చేయిస్తున్న అధికారులకు కనీసం కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేయకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం చాయ్ బిస్కెట్‌లు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు మధ్యాహ్నానికి భోజనం తెచ్చుకోమంటే ఇంటి నుంచి తెచ్చుకునే వాళ్లం కదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఉన్నతస్థాయి అధికారులు దాబా, హెూటళ్ల నుంచి భోజనాలు తెచ్చుకుని భోజనం చేశారు. లక్షలు, కోట్లల్లో ఖర్చు చేసి భోజనం పెట్టక పోవడంపై జిల్లా స్థాయి అధికారులు కేవీకే సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు.

ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

రేపు జరగబోయే మండలం తునికిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 25వ తేదిన జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని పర్యటన కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు శరవేయంగా పూర్తి చేయాలని, అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. హెలిపాడ్ స్థలాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిలు పరిశీలించారు. రెండు హెలికాప్టర్లు ట్రయల్ రన్ చేశాయి. కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతరని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ నగేష్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రవి, ప్రతాప్ రెడ్డి, కిరణ్,



తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, ఆర్డీవో మైపాల్, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి, అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- 27, 28న సరిగే సమ్మెను విజయవంతం చేయాలి
- జిల్లా గ్రామపంచాయితీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్

నవతెలంగాణ-మనోహరాబాద్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27, 28 తేదీలలో చేపట్టిన సమ్మెను జిల్లాలోని కార్మికులంతా విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె నోటీసును సోమవారం కార్మికులతో కలిసి ఆసిఫ్ ఎంపీడీవో కార్యాల సూపరెం టెండెంట్ కృష్ణమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల సరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు కార్మికులను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. అక్రమ అరెస్టులతో ఏ ప్రభుత్వం ఉద్యమాలను ఆపలేదని వెంటనే ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో అప్పుడు కాంగ్రెస్ పీపీసీ ప్రసిడెంట్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోపే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్నా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చి హామీలను మాత్రం నెరవేర్చడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని, అలాగే జీవో 51ని రద్దు చేసి జీవో 60ని అమలు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్‌ను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, శ్రీకాంత్, మహేష్, లక్ష్మి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

నవతెలంగాణ-మనోహరాబాద్



మనోహరాబాద్ మండలంలోని కాళ్ళాకల్‌లో సోమవారం అయ్యప్ప స్వామి 14వ మహాపడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు గురుస్వామి నత్తి మల్లేష్ ముదిరాజ్ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం గురుస్వామి జగ్గ ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే అయ్యప్ప స్వామి కీర్తనలతో, భక్తి పాటలతో అలరించారు. అయ్యప్ప స్వాములు అధికంగా పాల్గొని పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, భారతీయ జనతాపార్టి రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, నాచారం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్, మనోహరాబాద్ మాజీ ఎంపీటీసి పొట్టోల్ల లతా వెంకట్‌గౌడ్, కాళ్ళాకల్ తాజా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ ఎస్‌పి కాళీదాసన్, కూచారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి. నరేష్‌ముదిరాజ్, నాయకులు జగన్‌లతో పాటు మనోహరాబాద్, తూప్రాన్, మేడ్చల్ మండలా లనుండి అధిక సంఖ్యలో వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచ్‌లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేచర్ ఐకాన్ యూత్ అధ్యక్షునిగా నాయిని నందుగౌడ్

నవతెలంగాణ-మనోహరాబాద్





మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామ నేచర్ ఐకాన్ యూత్ 2025 సంవత్సరానికి నూతన అధ్యక్షునిగా నాయిని నందుగౌడ్‌ను యూత్ అధ్యక్షునిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని కూచారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను అలాగే ప్రభుత్వం ఇచ్చే ప్రతి స్వచ్ఛ కార్యక్రమాలను యూత్ సభ్యులంతా కలిసి కట్టుగా ఉండి చేపడుతూ జిల్లా స్థాయిలోనే మంచి గుర్తింపును నేచర్ ఐకాన్ యూత్ పొందింది. నేచర్ ఐ కాన్ అంటే ఒక గుర్తింపు ఉండే విదంగా ప్రతి ఆదివారం గ్రామంలో స్వఛ్ఛాభారత్ కార్యక్రమాలను నిర్వహిస్తూ జిల్లాతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి నేచర్ ఐకాన్ యూత్ నూతన కమిటీని సోమవారం గ్రూపు సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా నాయిని నందుగౌడ్, ఉపాధ్యక్షులుగా జాలిగామ జ్ఞానేశ్వర్, స్వామి, కార్యదర్శిగా బొంతపల్లి సాయికిరణ్, అకౌంటెంట్‌గా వంగాల రాజేస్‌గౌడ్, ఆడిటర్‌గా మొద్దు ఇమాన్యుయల్, పబ్లీషర్లుగా వనం నరేష్, సిద్దురెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేచర్ ఐకాన్ యూత్‌కు జిల్లాతో పాటు రాష్ట్రంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న యూత్ అని అలాంటి యూత్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా ముందుడి నడిపిన అధికారులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గత కమిటీకి ఇచ్చిన సహాయసహకారాలను తమకు కూడా ఇచ్చి నేచర్ ఐకాన్ సేవలను మరింత ముందుకు తీసుకెల్లడానికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు.

ఘనంగా సాగిన పోతలింగమయ్య గావురంగం

- బంగారమ్మ జాతరలో రెండో రోజు పోతరాజుల విన్యాసాలు

నవతెలంగాణ-శివ్వంపేట

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో కొనసాగుతున్న బంగారమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా రెండో రోజైన సోమవారం గ్రామంలో నుంచి ప్రత్యేకంగా బోనం ఊరేగింపుగా తీసుకెళ్లి పోత లింగమయ్యకు గావురంగం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష అశోక్ గౌడ్, కొడకంచి బిక్షపతి గౌడ్, వీరప్పగారి శంకర్, కొడకంచి అంజాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ పోల్దాస్ సంధ్య వెంకటస్వామి, పటేల్ రాములు, గుణంగారి పోచయ్య, ఎంచర్ల లింగం, మత్రికింది రాములు, డీలర్ కొమురయ్య, మానంగారి బిక్షపతి,మధు యాదవ్, గుణంగారి రాజు, కుమార్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉరి వేసుకొని యువకుడు మృతి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఉరివేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామం శివారులోని టిహెచ్ ఆర్ నగర్‌లో చోటుచేసుకుంది. సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన మంతూరి నితీష్ (25) తండ్రి చనిపోవడంతో తల్లి, చెల్లెలితో కలిసి బ్రతుకు తెరువు కోసం టైల్స్ పని చేసుకుంటూ పొన్నాల టిహెచ్ఆర్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా అతను ఒక అమ్మాయితో ప్రేమలో ఉండగా, వీరి ప్రేమ విషయం తెలిసిన అమ్మాయి కుటుంబ సభ్యులు, ఇద్దరి కులాలు వేరుకావడంతో జులై నెలలో గొడవకు దిగడంతో, అతను ప్రేమించిన అమ్మాయితో మనస్పర్ధలు వచ్చాయి. ఈ క్రమంలో ఆమె పురుగుల మందు తాగి చనిపోయింది. దీంతో నితీష్ కారణంగానే తమ కూతురు చనిపోయిందని వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జైలుకు వెళ్లోచ్చిన నితీష్, తన ప్రేమ వల్లే అమ్మాయి చనిపోయిందని బాధపడుతూ ఉండేవాడు. శనివారం రాత్రి తల్లి, చెల్లెలు గోడపల్లి గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లడంతో రాత్రి ఇంట్లో ఉరివేసుకొని నితీష్ చనిపోయాడు. తల్లి మంతూరి పద్మ ఫిర్యాదు మేరకు సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి
- 27,28న టోకెన్ సమ్మె నిర్వహిస్తామని వెల్లడి
- ఎంపీఓకు వినతిపత్రం అందజేసిన గ్రామపంచాయతీ కార్మికులు



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేస్తూ, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27,28 తేదీలలో నిర్వహించతలపెట్టిన టోకెన్ సమ్మె నోటీసును సోమవారం ఎంపీఓ తిరుపతి రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జీపీ కార్మికులుగా నిత్యం గ్రామాలలో సేవలందిస్తూ ప్రజలు అనారోగ్య బారిన పడకుండా పారిశుధ్య పనులు చేపడుతుండగా నెల, నెల చెల్లించాల్సిన వేతనం అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని ఆయన మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్మికుల కోసం తెచ్చిన మల్టిపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాలను కొనసాగిస్తూ, మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేసి, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు శివశంకర్, నర్సిములు, భాస్కర్,సైదమ్మ, వసంత,తదితరులు పాల్గొన్నారు.

25న సీఎం రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ నర్సాపూర్

మెదక్ జిల్లాలో ఈ నెల 25వ తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిస్తారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం ఆయన నర్సాపూర్ వచ్చిన సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు, మెదక్ చర్చిని నిర్మించి వందేళ్ల అవుతున్నందున వందేళ్ళ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని రూ.29.18 కోట్లు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడపాయల వన దుర్గ మాతను సందర్శించి అభివృద్ధికి రూ.35 కోట్లు మంజూరు చేయనట్లు తెలిపారు. ఏడుపాయలను పర్యాటక క్షేత్రంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుప్రభాతరావు, మైపాల్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

28న మున్సిపల్ దుకాణాలకు బహిరంగ వేలం పాట

- మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపల్‌లోని దుకాణ సముదాయాలకు కిరాయి పద్ధతిన ఇవ్వడానికి ఈ నెల 28న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. పట్టణంలోని పాత పుర పాలక కార్యాలయం వద్దనున్న 4 దుకాణాలను (షాపు నంబర్ 1,3,4, 5) కిరాయి పద్ధతిన కేటాయించుటకు వేలం పాట నిర్వహిస్తుమన్నారు. ఈ నెల 27 సాయంత్రం 05:00 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు టెండర్లు వేయాలని ఆయన కోరారు. మున్సిపల్ పరిధిలోని 4 దుకాణాలకు సంబంధించి నెలసరి అద్దె ప్రతిపాదనపై ఐదు సంవత్సరాల కాలానికి కేటాయించడం షట్టర్‌లకు నియమ, నిబంధనలకు లోబడి పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించుటకు నిర్ణయించామని తెలిపారు. మిగతా వివరాలకు మున్సిపల్ కార్యాలయం పని వేళల్లో సందర్శించాలని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.

గుండ్లపల్లిలో నవీన్ గుప్త ఆర్థిక సహాయం

నవతెలంగాణ-శివ్వంపేట



మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన సింధు స్వామి మరణించిన విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ నాయకులు ఎల్కంటి వినోద్ కుమార్, గొర్రె సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు షఫీయొద్దీన్ చేతులమీదుగా సోమవారం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ ఆపదలో ఉండే బాధిత కుటుంబాలకు తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పునుతల దత్తు, మస్కురి సత్యనారాయణ, బాధరి లక్ష్మారెడ్డి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, బాధరి నారాయణరెడ్డి, డప్పు నర్సిములు, తాళ్ల కృష్ణగౌడ్, దినకర్ రెడ్డి, ఎలుక మహబూబ్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నోలో జాతీయ రైతు దినోత్సవం

- ప్రిన్సిపల్ టి.రామకృష్ణారావు

నవతెలంగాణ-తూప్రాన్





తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రిన్సిపల్ టి రామకృష్ణ రావు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ పర్యావరణ మిత్రమండలి అవార్డు గ్రహీత ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన బాలేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు గొప్పతనాన్ని ప్రాముఖ్యతను విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు. దేశంలో ఎక్కువ శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, వ్యవసాయం లేనిదే దేశం లేదు దేశం లేనిదే వ్యవసాయం లేదనే మాదిరిగా వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విపత్కర పరిస్థితులలో కూడా వ్యవసాయం ప్రజలను ఆదుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ రామకృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో దినదినాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు వ్యవసాయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యవసాయదారులు పండించే పంటలతో ద్వారా దేశ ప్రజలకు అన్నదాతలుగా పరిగణించవచ్చునని తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు సమీపంలో ఉన్న పంట పొలాలకు వెళ్లి రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించి, పంటలను పండించే విధానాలను తెలుసుకున్నారు. విద్యార్థులు పంట పొలాల్లోకి వెళ్లి స్వయంగా పంటలను పరిశీలించి, సాగు విధానాన్ని గమనించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు వ్యవసాయ రంగంపై నృత్య ప్రదర్శన చేయడంతో పాటు పాటలు పాడి విద్యార్థులను ప్రేక్షకులను, చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులను పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ అశోక్, సి అండ్ ఐకాన్ ఇన్చార్జి రాజేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆదర్శ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
మంగళవారం | 24 డిసెంబర్ 2024 | www.navatelangana.com

పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో పేదలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షాలు విమర్శించడం సిగ్గుచేటన్నారు. పేదలకు గూడు, కూడు కావాలన్నదే ఇందిరమ్మ రాజ్యం లక్ష్మన్నారు. ప్రతిపక్షాలు గాలి మాటలు మాట్లాడటం మానుకోవాలని, పని చేసే రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే సరైన బుద్ధి చెప్తారన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు, గాడేపల్లి శ్రీనివాస్, నేత నాగరాజ్, అజ్గర్, చెప్యాలా శేఖర్, గాజుల శీను, సురేష్, అరుణ్, కృష్ణ, మహంకాళి చంద్రం తదితరులు పాల్గొన్నారు

గవర్నర్‌ను కలిసిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి వినతి పత్రం అందించారు. సోమవారం సిద్దిపేటకు వచ్చిన గవర్నర్‌ను కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అదేవిధంగా బోనాలను ఎత్తుకొని, పోతురాజుల వేషాధారణతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బాలకిషన్, జిల్లా ప్రధానకార్యదర్శి డ్యాగ నవీన్ కుమార్, జిల్లా కోశాధికారి కరుణాకర్, రాష్ట్ర నాయకులు సురేందర్, జిల్లా నాయకులు వెంక రెడ్డి, మహేంద్ర చారి, కృష్ణవేణి, రాజేష్ , కనకరాజ్, వరలక్ష్మి, సావిత్రి, శేఖర్, క్రాంతి కుమార్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

అక్కన్నపేట మండలంలోని రేగొండ గ్రామానికి చెందిన పెండ్యాల ప్రశాంత్ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబానికి సోమవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్‌లోని గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు బీమా సౌకర్యం, మెరుగైన బ్యాంకు సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ యస్ రామకృష్ణ, ఎంపీ ఓ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులు బాగుంటేనే దేశం బాగుంటది

నవతెలంగాణ-గజ్వేల్





అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సబ్బుబిళ్ల మీద రైతు చిత్రాన్ని చిత్రించారు. గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకాన్ని నడిపించే ప్రత్యక్ష దైవం రైతన్న అన్నారు. దేశంలో స్వార్థం లేని మనిషి అంటే రైతన్ననే, దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కృషి మాటలో చెప్పలేనిన్నారు.

బాధితుడికి రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేత

- కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి రూ.2.50 లక్షల ఎల్ఓసి ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన గాంద్రపాటి స్వామి గత కొద్ది రోజుల నుంచి పెరాలసిస్‌తో బాధపడుతుండగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో నిమ్స్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. చికిత్సకు 3 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రూ.2.50 ఎల్ఓసి సీఎం సహాయనిధి కింద వారి మిత్రుడు ప్రశాంత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

గత 15 ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఒప్పందం ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని మండలం సమగ్ర శిక్ష బాధ్యులు దాసరి పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గత 14 రోజుల నుంచి సిద్దిపేట కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని చెప్పారు. మండలంలోని నర్మెట కేజీబీవీలో ఉపాధ్యాయుల సమ్మె బాట పట్టడం వల్ల విద్యార్థులకు విద్యాబోధన నిలిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆలోచించి ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ పద్మ ఉపాధ్యాయులు సంగీత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీసీఓ మధుసూదన్, సిఆర్పీలు అశోక్, మోహన్ బాబు, రేణుక, పీటీఐలు చంద్రశేఖర్, బాబు, రమేశ్, రాజు, సుధాకర్, ఐఈఆర్పీలు శ్రీనివాస్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ



నవతెలంగాణ- సిద్ధిపేట

కథల తాతయ్య ఎన్నవల్లి రాజమౌళి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాహిత్యంలో కూడా రాణించాలని సూచించినట్లు తెలిపారు. సుమారు 150 మంది విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయ బృందం భాగ్యలక్ష్మి దేవిక, విజయలక్ష్మి, కృష్ణవేణి, శ్రీనివాస్, పద్మజా తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకునే వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-దౌల్తాబాద్

కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. దౌల్తాబాద్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన తోడంగి భాస్కర్ (27) వ్యవసాయం, ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవిస్తుంటారు. ఐదు సంవత్సరాల క్రితం విజయలక్ష్మి- భాస్కర్ ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఐదు సంవత్సరాల నుంచి దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో పంజ ఎల్లం దగ్గర ట్రాక్టర్ దోజర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం భార్య భర్తలు ఇద్దరు కాపురం విషయంలో గొడవ పడ్డారు. అనంతరం సిద్దిపేటకు వెళ్తానని ఉదయం 7:00 గంటలకు ఇంట్లో నుంచి వెళ్ళాడు. ఉదయం 8:30 గంటలకు మెడకు తాడుతో ఉరివేసుకొని ఫోటో భార్యకు వాట్సాప్ చేశాడు. ఆమె చూడకపోవడంతో తన తోటి డ్రైవర్ మహంకాళి బాబుకు ఫోటో వాట్సాప్ చేసి బాబు అన్న జాగ్రత్త, మిస్ యు అన్న, సారీ అన్న అంటూ మెసేజ్ చేశాడు. వెంటనే బాబు కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయడంతో భాస్కర్ ఆచూకీ కోసం వెతుకుతూ వారి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. అక్కడ మామిడి చెట్టుకి భాస్కర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. విషయం పోలీసులకు తెలియజేయడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు.

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఒంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా ఉత్తమ రైతులను సోమ వారం మార్కెట్ కార్యాల యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల కోసం పట్టించుకునే దాఖలాలు లేవని వారు చెప్పారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో రైతులకు సంబంధించి ఏ సమస్య ఉన్నా తక్షణమే పరిష్కారం అవుతుందని వారు తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు అందు బాటులో ఉంటుందని వార న్నారు. రైతులకు రుణ మాఫీతో పాటు సంక్రాం తిలో రైతు భరోసా ఇతర పథకాలను అమలు చేస్తా రని వారు చెప్పారు. ప్రభు త్వం రైతు లకు ఏమీ ఒరగ బెట్టిందని వారు ప్రశ్నిం చారు. ఏడాది కాలం లోనే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు నరసింహారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, యాదయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాముడు గౌడ్, శివారెడ్డి, అజ్గర్, బాలు, బాలా గౌడ్, గణేష్, జమీర్ బేగ్, అరుణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

కులమతాలు సమాన భావంతో ముందుకు వెళ్లాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

అఖండ భారత దేశంలో అన్ని మతాలు, కులాలు సమానమేననే భావనతో భారతదేశంలో సెక్యులరిజం ఉన్నదని ఉమ డి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాద‌వ రెడ్డి అన్నారు. జిల్లా గజ్వేల్ నియో జకవర్గ క్రిస్మస్ పండుగ సంద ర్భంగా ప్రభుత్వ పరంగా గజ్వేల్ పట్టణంలోని క్రిష్టియన్ భవన్‌లో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిలు మాట్లాడుతూ కులాలు, మతాలు వేరైనప్పటికి మనందరం ఒకటేననే అనే భావనతో కలిసి జీవిస్తున్నామని, కులాలు మతాలు వేరేనప్పటికీ సారాంశం ఒకటేనన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో భారతదేశంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయన్నారు. క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు. అనంతరం యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఫిలోసిఫి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఎమ్మార్వో శ్రవణ్ మాజీ ఎంపీపీ మోహన్ ఆ క్రిస్టియన్ ఫిలాసఫీ గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి, అక్కారం యాదగిరి, నరసింహారెడ్డి, సుభాష్ చంద్రబోస్, శివారెడ్డి, అజ్గర్, తహశీల్దార్ శ్రవణ్ కుమార్ అధికారులు క్రిస్టియన్లు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొగుట

మండల వనరుల కేంద్రంలో సోమ వారం పిఆర్టియు 2025 నూతన కాల మానిని మండల విద్యాధికారి వి.నర సయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పిఆర్టియు మండల అధ్యక్షులు పుల్ల గూర్ల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శులు బి. సురేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తాతిరెడ్డి హను మారెడ్డి, సోమగారి నాగిరెడ్డి, ముక్క రమే ష్ , బి. మల్లారెడ్డి, పి. అంజిరెడ్డి, ఏ.వి. గౌరారెడ్డి, ఏ సుధాకర్, రాష్ట్ర కార్యదర్శిలు పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు, మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, కనకయ్య, శంభు రెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు : మండలంలో అక్కెనపల్లి గ్రామానికి చెందిన హార్వెస్టర్ డ్రైవర్ మామిడి తిరుపతి గౌడ్(38) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి గౌడ సంఘం తరపున రూ.5వేలు, హార్వెస్టర్ యూనియన్ తరుపున రూ.10 వేలు, గ్రామ ట్రాక్టర్ యూనియన్ తరుపున రూ.5వేలు ఐదు వేల వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అందుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్, రాజు గౌడ్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, మల్లేశం యాదవ్, హార్వెస్టర్ యూనియన్ అధ్యక్షులు కొల్ల నరేందర్ రెడ్డి, యాదవరెడ్డి, కనుకయ్య, పరమేశ్వర్ రెడ్డి, సంపత్, తిరుపతి రెడ్డి, సదానందం, సంపత్, పరుశురాములు, మల్లేశం పాల్గొన్నారు.

నారు మడులను పరిశీలించిన ఏవో



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలో వరి నారు ప్రస్తుతం తగ్గుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా నారు మడులలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి వసంత రావు రైతులకు సూచించారు. సోరువారం మండలంలోని పలు గ్రామాలలో నారు మడులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నారుపోసుకునే ముందు నారుమడికి సరిపడా సుమారు 2 క్వింటాళ్లు బాగా మాగిన పశువుల ఎరువు లేదా కోళ్ళ ఎరువు, కిలో జింక్ సల్ఫేట్ తప్పని సరిగా వేసుకోవాలని, భాస్వరాన్ని రెట్టింపు మోతాదులో వేసుకోవాలన్నారు .రాత్రిపూట నారుమడిలో నీళ్ల లేకుంటే చలి ప్రభావం మొక్కలపై తగ్గుతుందన్నారు. ప్రతిరోజూ ప్రొద్దున వెచ్చని నీటిని పెట్టి సాయంత్రం తీసివేయాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడి చుట్టు ఒక అడుగు ఎత్తులో పలుచ ని పాలిథీన్ షీట్ లేదా ఖాళీ ఎరువుల సంచులతో కుట్టిన పట్టాలను సాయంత్రం వేలలో కప్పి ఉదయం పూట తీసివేయాలన్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు 10డిగ్రీల కంటే తగ్గినప్పుడు చలి తీవ్రత పెరిగి నారు ఎర్రబడడం, సరిగ్గా ఎదగకపోవడం పంట కాలం పెరిగిపోవడం, పోషకలోపాలు ముఖ్యంగా జింక్ లోప లక్షణాలు కనిపించే అవకాశం ఉన్నదన్నారు. ఈ జింక్ లోపం వల్ల ఆకులపై తుప్పు మచ్చలు ఏర్పడుతాయి. ఈ లోప నివారణకుగాను లీటరు నీటికి 2గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్,విష్ణు వర్ధన్, మీనాక్షి ,తదితరులున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్టు



నవతెలంగాణ-మర్కుక్

గంజాయి సేవించి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన ఘటన మర్కుక్ మండలంలో చోటు చేసుకుంది. సోమవారం ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు. వారి వద్ద 76 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. మండలంలో గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయించినా, సేవించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలాంటి వారు ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

డీఎంహెచ్ఓను కలిసిన ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యులు



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్‌ను జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ , క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010, తీసి పిసిడిటి (పి ఎన్ డి టి) 1994, ఆక్ట్, అనుసరించి విధిగా రిజిస్ట్రేషన్, రెన్యువల్స్ చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. చట్టవ్యతిరేకముగా పనిచేసిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు ఏవైనా లోపాలు ఉంటే సరి చేసుకోవాలని వైద్య సేవలో ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదని హెచ్చరించారు.

రెవెన్యూ డివిజన్ చేయాలని తహసిల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ గౌడ్, మద్దూరు మండల మాజీ కో ఆప్షన్ మేంబర్ ఎండి జిలాని, నాయకులు ఇప్ప నిషికాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేచరేణి కనుకయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఇండ్ల చంద్రమౌళి మీస సత్యనారాయణ, బంగ్లా సుధాకర్ రెడ్డి, చిగుళ్ల రాములు, జంగిలి యాదగిరి, దాకురి విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

వివాహానికి ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన రైతు కూలీ కూతురు వివాహం జరుగుతున్న విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు జేఎస్ఆర్ దృష్టికి తీసుకెళ్లారు. నిరుపేద యువతి పాకాల పావని, వివాహం ఈ నెల 26న వివాహం ఉండటంతో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి రూ.5 వేలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మయోజు చక్రపాణి, బట్ట బాల్ రత్నం, బండారు రంజిత్ రెడ్డి, చిట్యాల సురేశ్, పల్లారపు భగత్ రెడ్డి, జాప నర్సింలు, తాటికొండ రాజు తదితరులు పాల్గొన్నారు

బైండోవరు ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-సిద్ధిపేట

బైండోవర్ ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో దుబ్బాక తహసీల్దార్ వద్ద బైండ్ ఓవర్ ఆయిన వ్యక్తి చేపూరి నర్సింలు, ఏ.నరేష్ ఇటీవల మళ్ళీ ఆల్ప జోలం రవాణా చేస్తూ మళ్ళీ నేరంలో భాగం అయినాడని, నేడు బైండ్ ఓవర్‌కు సంబంధించిన బ్రీచ్ అమౌట్ అతని కుటుంబ సభ్యులు రూ.లక్ష చెల్లించడం జరిగిందని తెలిపారు. ఎటువంటి నేరం చేయమని గతంలో బైండోవర్ అయిన వ్యక్తులు, నేరస్థులపై తగిన చర్యలు ఉంటాయని, బైండోరు ఉల్లంఘనల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిని క్రిస్మస్ వేడుకలు





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ఎస్ఎస్‌సి, సిబిఎస్‌సి విద్యార్థులు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం విద్యార్థులు మేరీమాత వేషధారణలో, శాంతా క్లాస్ రూపంలో పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కాట రాయప్ప పాల్గొని మాట్లాడుతూ రెండు వేల సంవత్సరాల క్రితం డిసెంబర్ 24వ తేదీ అర్ధరాత్రి 12 తర్వాత జీసస్ జన్మించారన్నారు. అందుకని డిసెంబర్ 25వ తేదీన అతని జన్మదినాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ శాంతిని పాటించాలని ప్రేమ అనురాగాలను కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఐక్యమత్యంగా ఉండాలని తనకు తాను ప్రేమించుకుంటూ ఇతరుల పట్ల ప్రేమ అభిమానంతో ఉండాలని తెలియజేస్తూ విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి కేకులను పంచారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకర్షించాయి.

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో సోమవారం కల్వరి గ్రేస్ పేలోషిప్ చర్చిలో, తహసీ ల్దారు కార్యాలయంలో పాస్టర్ మధు అధ్వర్యంలో మిని క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రార్థనలు చేశారు .ఈ కార్యక్రమం లో తహసీల్దారు ఆరిఫా, ఉప తహసీల్దారు భాగ్యరేఖ , కిషన్, రాము, దాసు తదితరులున్నారు.



నవతెలంగాణ-సిద్ధిపేట

సి డబ్ల్యూ పోస్నేట్ చర్చి అధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు పాల్గొని క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వశాంతి కోసం జీసస్ చెప్పిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలందరూ సమానత్వమేనని ఏసుక్రీస్తు బోధించాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ వహాబ్, కలిముద్దీన్, బుస్సాపూర్ గ్రామ సర్పంచ్ సదాశివరెడ్డి, రియాజుద్దీన్, ఎండి అజ్మత్ అలీ, రాజ్ రెడ్డి, జనార్ధన్, మంద వనజ, సంతోషి, సాంబమూర్తి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

పశువుల పాకలో యేసు క్రీస్తుగా జన్మించి తనను ఇబ్బందులకు గురిచేసిన వారిపై క్షమాభిక్ష చూపి ప్రపంచ వ్యాప్తంగా యేసు క్రీస్తు కరుణామయుడిగా కీర్తింపబడుతున్నారని బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బీగుళ్ల మోహన్ సోమవారం తెలిపారు. యేసు క్రీస్తు చేసిన భోదనలు సర్వ మానవాళికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవనం సాగిస్తూ ఇతరులపై కరుణ, జాలి, ప్రేమ చూపుతూ తోచిన విధంగా సహాయ సహకాలందించాలని మోహన్ సూచించారు. క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ భక్తి శ్రద్దలతో క్రిస్మస్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మోహన్ కోరారు.

ఆడపిల్లలకు ఉన్నత విద్యను అందించాలి



నవ తెలంగాణ మిరుదొడ్డి : తెలంగాణలోని ఆడబిడ్డలందరూ ఉన్నత విద్యను కొనసాగించాలని క్రైమ్ సామాజిక కార్యకర్త జరా ప్రతాప్ అన్నారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ప్రతి బాలిక ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మహనీయులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేతో పాటు చాకలి ఐలమ్మ లాంటి సాయుధ పోరాట యోధుల గురించి పిల్లలకు పూర్తిగా తెలపాలని సూచించారు. ఒక సామాజిక కార్యకర్తగా నా బాధ్యతని 30 సంవత్సరాల నుంచి పిల్లలు బడికి పెద్దలు పనికి అనే ఆలోచనతోనే పని చేయాలని తెలిపారు పుట్టిన బిడ్డనుండి మొదలు పెడితే 18 సంవత్సరాల వయసు ఉన్న వారందరికీ ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న ఆడబిడ్డలు పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ఉందని తెలిపారు హాస్టల్‌లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందన్నారు. కస్తూర్బా పాఠశాల లాంటి అనేక చోట్ల ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు ఎన్నో ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవ సందర్భంగా రైతుకు సన్మానం

నవతెలంగాణ-సిద్ధిపేట



రైతు దినోత్సవ సందర్భంగా గోవర్ధన్ అనే రైతును సిద్ధిపేట సమీకృత మార్కెట్లలో ఘనంగా సన్మానించినట్లు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం రైతులకు ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన రైతులకు పింఛన్ ఇవ్వాలని, ఇతర సూచనలను అమలు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం మరిన్ని పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలను నరేష్, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సందీప్ రెడ్డి, అనిల్, రాకేష్, రఘుపతి, సురేందర్ రెడ్డి, మల్ల రెడ్డి, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి క్షమాపణ చెప్పాలి



- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్‌షా అవమానించడం విడ్డూరమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ఎందరో రాజకీయంగా ఎదుగుతూ ఆయననే అవమానిస్తున్నారని ఆవేదన చెందారు. వెంటనే పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్‌షాను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం హోం మంత్రి వాక్యాలను ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. ఇందులో భాగంగానే సిద్దిపేటలో మంగళవారం కేంద్రమంత్రి అమిత్ షా వాక్యాలను నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని ఆయన తెలిపారు.

గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే


నవతెలంగాణ-నంగునూరు



మండలం గట్ల మల్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతోంది. ఆరు గ్యారంటీలతో ముందుకు వెళుతున్నామని కాంగ్రెస్ నాయకులు గాండ్ల రమేష్ చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియ జేశారు. రాబోయే నూతన సంవత్సరంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లలిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుసుంబ రాజేశం, మాటూరి మల్లేశం, ఎర్ర రమేష్, మంగళారపు వెంకటేష్, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

నవతెలంగాణ-దుబ్బాక



కాంగ్రెస్ సర్కార్‌తోనే బడుగు, బలహీన వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ రఫీయొద్దీన్ అన్నారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట పదో వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సోమవారం పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ గృహజ్యోతి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ కుమార్, అన్వర్, సత్తయ్య పలువురున్నారు.

యోగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

నవతెలంగాణ-చేర్యాల



మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుచున్న ఎస్.భాను ఈ నెల 22, 23 తేదీలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన యోగా రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ లింగాల పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి భాను, పీడీ సురేష్, పీఈటీ రేణుకను ప్రిన్సిపాల్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 13న మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీలలో విద్యార్థి పాల్గొననున్నట్లు తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

- బొంబాయి శ్రీనివాస్

నవతెలంగాణ-దుబ్బాక



నల్లగొండ జిల్లా కేంద్రం లో ఈనెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్న "టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభ"లను జయప్రదం చేయాలని, ఆ సంఘం దుబ్బాక మండల అధ్యక్షులు బొంబాయి శ్రీనివాస్ కోరారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యా రంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతిపై మేధావులతో లోతైన చర్చ జరుగుతుందని స్పష్టం చేశారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. దుబ్బాక మండలంలోని ఉపాధ్యాయు లందరూ ఈ మహాసభలకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మండల నాయకులు ఏ.రాములు, హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం సంజీవ్, యాదగిరి, గోపాలకృష్ణ, శ్రీనివాస్, వేణుగోపాల్, ధర్మాగౌడ్ ఉన్నారు.

అయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని తునికి ఖల్సా గ్రామ రైతు వేదికలో సోమవారం అయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అయిల్ ఫేడ్ అధికారులు అనిల్ కుమార్, శంకర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిల్ పామ్ సాగు ద్వార అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. అయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్య పద్ధతి సంమాగ్రి పై 90 శాతం రాయితీని కల్పిస్తుందని, సాగు చేస్తున్న రైతులకు ఏడాది రూ.4200 లు అందజేస్తుందని తెలిపారు. 3 సంవత్సరాల వరకు అంతర పంటలుగా కూరగాయలు, అపారాలు, సాగు చేసుకోవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారిణి శేష శయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 265 ఎకరాల్లో అయిల్ పామ్ సాగు అవుతుందని, అయిల్ పామ్ సేద్యంలో యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అయిల్ పామ్ సాగు వలన భవిష్యత్‌లో మంచి లాభాలను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్, సంతోష్, భారతి, సుప్రజ, లక్ష్మణ్, అయిల్ ఫీల్డ్ ఆఫీసర్ గణేష్, రైతులు జహంగీర్, విద్యకుమార్ గౌడ్, జానీ, కిష్టారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వామి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో సత్తా చాటిన దుబ్బాక విద్యార్థులు

నవతెలంగాణ-దుబ్బాక

హైదరాబాద్‌లో ఈనెల 22న నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో దుబ్బాక విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌కు చెందిన మేఘన-గోల్డ్ మెడల్,శర్వాణి-సిల్వర్ మెడల్, గాయత్రి వివేకానంద విద్యాలయానికి చెందిన నిశాల్-సిల్వర్ మెడల్, మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థి హర్షవర్ధన్-గోల్డ్ మెడల్ లను గెల్చుకున్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు. ఆత్మరక్షణ, మహిళల భద్రతకు కరాటే విద్య ఎంతోగానో ఉపయోగపడుతుందని, కరాటే శిక్షణ క్లాసులు ప్రారంభమైనాయన్నారు.



రసాయనిక ఎరువులతో కాలుష్యం అవుతున్నాయి

- తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వాడడం వల్ల నేల, వాయు వు అన్ని కాలుష్యం అవుతున్నాయని తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పెద్ద మాసాన్ పల్లి రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవం జరుపుకున్నారు. రైతు లకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరు వులు, పురు గుల మందు వాడడం వల్ల నేల, వాయువు అన్ని కాలుష్యం అవుతున్నాయన్నారు. రైతుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. రైతులు రసాయనిక ఎరువులపై ఆధార పడడం వలన రైతులకు రోజు రోజుకి పెట్టు బడి ఖర్చు పెరుగుతుంద తెలిపారు. దీనిని అధి గమించడా నికి రైతులు సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. అధికారుల సలహాలు, సూచన మేరకు ఎరువులు వాడాలి, వరి కోయ్యాలను తగలబెట్టకుండా వేస్ట్ డీకంపోజర్ వినియోగించాలన్నారు. అదేవిధంగా కీటకాలను నియంత్రించడానికి జిగురు, అట్టలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగం గా రైతులకు వేస్ట్ డీకంపోజర్, జిగురు, అట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ సేవలు మరువలేనివి





నవతెలంగాణ-గజ్వేల్



గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ సేవలు మరువలేనివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నికిత్ అంజుమ్ అన్నారు. సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ ప్రారంభించి మాట్లాడుతూ నిత్యజీవితంలో గణిత శాస్త్ర ఉపయోగాన్ని తెలిపారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి వెంకటేష్ మాట్లాడుతూ 1729ను రామానుజన్ సంఖ్యగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఇది రెండు వేర్వేరు మార్గాలలో రెండు ఘాతాల మొత్తంగా వ్యక్తీకరించగల కనిష్ఠ సంఖ్య అని, ఈ సంఖ్యను ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గుర్తించారని తెలిపారు. అందుకే దీనిని హార్డీ-రామానుజన్ సంఖ్య అని కూడా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గణపతి రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ గణిత శాస్త్ర విభాగాధిపతి డి.వెంకటేష్, డాక్టర్ ఎస్. డాక్టర్ మహేందర్, డాక్టర్ ఆర్. మహేందర్ రెడ్డి, డాక్టర్ వి.వెంకటేశ్వర్లు, డాక్టర్ వై.రామచంద్రం, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ పెద్దిరాజు, డాక్టర్ అమలా దేవి, మార్కండేయ, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు దూల్మిట్ట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మద్దూరు, చేర్యాల ఎంఈఓలు వరదరాజు, కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీనివాస రామానుజన్ గణిత పరిశో ధనల గురించి గణితానికి ఆయన చేసిన సేవలు మరువలేని అని వారు కొని యాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక

జీవితంలో గణితంకు పాత్ర ఎంతో ఉందని. అన్ని సబ్జెక్టులకు మూలం గణితమే అని హెచ్ఎం ఎండీ.సాదత్ అలీ తెలిపారు.గణితాన్ని నేర్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని స్పష్టం చేశారు.సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట జెడ్పీహెచ ఎస్‌లో నిర్వహించిన గణిత దినోత్సవానికి మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా హాజరైన్నారు. విద్యార్థులకు గణితంలో క్విజ్, ఫార్ములా పోటీలతో పాటు ఉపన్యాసాలు, డ్రామా ప్రదర్శన నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మావతి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, దినేష్, శ్రీనివాస చారి పలువురున్నారు.

స్టెఫిన్స్ హై స్కూల్లో గణిత దినోత్సవం

నవతెలంగాణ-సిద్ధిపేట





పట్టణంలోని స్టెఫిన్స్ హై స్కూల్లో రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టోనీ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శనలో వారి ప్రతిభ పాటవాలను ప్రదర్శించాయన్నారు. ఇలాంటి గణిత ప్రదర్శనలు విద్యార్థులు చేయడం సంతోషంగా ఉందన్నారు. వారు భవిష్యత్తులో మంచి గణిత శాస్త్రవేత్తలుగా తయారవుతారని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

పంచతంత్ర పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్షేత్రస్థాయి పరిశీలన కోసం పొలం పనులు చేస్తున్న రైతుల దగ్గరికి ఉపాధ్యాయులు తీసుకువెళ్లి రైతులు చేస్తున్న పొలం పనుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులను శాలువాతో సన్మానించారు.విద్యార్థులందరూ రైతు వేషధారణతో రావడం చూపరులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి. శ్యామల మాట్లాడుతూ రైతే రాజని మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని, దేశంలో ఎక్కువమంది వ్యవసాయం మీద ఆధారపడి, జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రసవత్తరంగా సీఎం కప్పు స్విమ్మింగ్ పోటీలు

నవతెలంగాణ-సిద్ధిపేట

సీఎం కప్పు జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలు సోమవారం ఉత్సాహ వాతావరణంలో పోటా పోటీగా జరిగాయి. స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మను చౌదరి, డివైఎస్ఓ జయదేవ్ ఆర్య సూచనల మేరకు జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలను, బాలికలకు, బాలురకు వేరువేరుగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలోని స్విమ్మింగ్ పూల్‌లో ఉదయం 10 గంటలకు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, డివైఎస్ఓ కార్యాలయ సిబ్బంది సమక్షంలో పోటీలను, రాష్ట్రస్థాయి ఎంపికలను నిర్వహించినట్లు తెలిపారు. ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బటర్ ఫ్లై, బ్రెస్ట్ స్ట్రోక్ విభాగాలలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా నుంచి సుమారుగా 40 మంది వరకు క్రీడాకారులు వివిధ మండలాల నుండి హాజరై పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. అనంతరం వివిధ విభాగాలలో గెలిచిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేశారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పాటు, భోజన వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సంజీవ్, విజయ్, పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టై బెల్టులు అందజేత

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు, ఇంగ్లీష్ ల్యాబ్ మెటీరియల్, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కిష్టారెడ్డి, పాఠశాల అధ్యాపకుడు, లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ, మానవ సేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బుక్స్, మెటీరియల్ అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బూరుగుపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, టై బెల్టులు బుక్ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని, లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ సంజయ్ గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ పరమేశ్వర చారి, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, టీచర్లు శ్రీనివాస్, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రఫీఖ్, కవిత, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి వెన్నుముక అన్నదాత

నవతెలంగాణ-రాయపోల్



దేశ ప్రజలందరూ స్వచ్ఛమైన ఆహారం తీసుకుంటున్నారంటే రైతులు పంటలు పండిస్తేనే సాధ్యమవుతుందని దేశానికి వెన్నుముక రైతులే అన్నారు. సోమవారం రాయపోల్ మండలం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కిసాన్ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రైతులు, శ్రమ రైతులు వ్యవసాయం చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఇందులో విద్యార్థులందరు రైతులుగా వేషధారణ అలంకరించుకొని రైతు, ఆవశ్యకతను వివరించారు. దేశానికి వెన్నుముక రైతు అలాంటి రైతును అందరం గౌరవించుకోవాలి, అందరం రైతును కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున్, స్రవంతి, మంజుల, శృతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యాధి నివారణకు మందులను తప్పనిసరిగా వాడాలి

నవతెలంగాణ-తొగుట



బోద వ్యాధి నివారించేందుకు ప్రభుత్వం అందిస్తు న్న మందులను తప్పనిసరిగా వాడాలని హెల్త్ ఎక్స్ టెన్షన్ అపిసర్ చక్రధర్ అన్నారు. సోమవారం మండలంలోని బండారుపల్లి గ్రామంలో బోదవాది నివారణ కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 25వ తేదీన గ్రామంలో 20 సంవత్సరాలు పైబడిన 300 మందికి రక్త నమూనాలు సేకరించామని తెలిపారు. ఈ రక్తనమూణాలు రాత్రిపూట మాత్ర మే సేకరిస్తే దోమకాటు వివరాలు తెలుస్తాయన్నారు. ఈ సేకరణలో ఎవరికి వ్యాధి ఉన్నట్టు రాలేదన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాను రెండు బ్లాకులుగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక బ్లాకులో బండారుపల్లి గ్రామం ఉన్నందున ఈ నమూనాల సేకరించి దీనిపై ప్రత్యేక దృష్టి సాధించా మన్నారు. బోదకాలు నివారణ కోసం 6 సంవత్సరాలు, ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందిస్తున్న డిఈసి, ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి ఒక్కరూ వాడాలని సూచించారు. క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరము ఈ మాత్రలు వాడినట్లయితే ప్రతి ఒక్కరిలో బోద వ్యాధి సంక్రమించే అవకాశం ఉండదని అన్నారు.. ప్రజలు ఎక్కడ మురుగునీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అదే నీటిలో గుడ్లు పెడుతుందన్నారు ఆ సమయంలో అంటీ లార్వా ఆప రేషన్ భాగంగా గ్రామంలో మూడుసార్లు పాగింగ్ చేసామన్నారు. మురుగునీటిపై మందులు పిచికారి చేస్తే గుడ్డు దశలో ఉన్న దోమ జాతిని నిర్మూల చేయాలన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు జిల్లా ఫైలేరియా అధికారులు కొండయ్య కోటేశ్వరరావు సుధీర్ నగేష్ ప్రభుతోగుట వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి మాత్రలు పంపిణీ చేశారని చెప్పారు.

క్రాంతి పాఠశాలలో గణిత దినోత్సవం

నవతెలంగాణ-సిద్ధిపేట



పట్టణంలోని క్రాంతి పాఠశాలలో మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల గణిత ప్రదర్శనలు, పోటీలలో పాల్గొన్నారు. చిన్నారులు గణిత ఆటలు, పజిల్స్, క్విజ్ లాంటి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా "గణిత నిధి వేట" (ట్రెజర్ హంట్) , గణిత అష్టావధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విద్యార్థులు జట్లుగా ఏర్పడి, గణిత సమస్యలను పరిష్కరిస్తూ, సూచనలను అనుసరిస్తూ దాగి ఉన్న నిధిని కనుగొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు గణితాన్ని ఆటలాగా ఆనందంగా నేర్చుకున్నారు. పాఠశాల చైర్మన్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రం గొప్పతనాన్ని, రామానుజన్ లాంటి మహా మేధావుల సేవలను కొనియాడారు. గణితం రోజువారీ జీవితంలో ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. క్విజ్ పోటీ, నిధి వేట, ఇతర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

సాంస్కృతిక సారధి చైర్ పర్సన్‌ను కలిసిన కళాబృందం

నవతెలంగాణ-కొండపాక



తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలక్కను తెలంగాణ సంస్కృతిక సారధి గజ్వేల్ కళాబృందం సోమవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్‌తో సమావేశమయ్యారు. పల్లె పల్లెనా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్థమయ్యే రీతిలో తెలుపాలని విషయాలను సూచించినట్టు గజ్వేల్ టీం లీడర్ పిల్లుట్ల శ్యాంసుందర్ తెలిపారు. ఆటపాటలతో నాటికలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని అదేవిధంగా సాంస్కృతిక సారథి భవిష్యత్ కార్యాచరణ గురించి దిశా నిర్దేశం చేసినట్టు తెలిపాడు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ససువాల కనకయ్య, పిల్లుట్ల ప్రకాష్ , గెంటే హరిప్రసాద్ , తండ బిక్షపతి , రాచపల్లి శైలజ ఉన్నారు.

ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-దుబ్బాక



ప్రజలకు అండగా మేమున్నామన్న భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని సీఐ పీ.శ్రీనివాస్ తెలిపారు.శాంతి భద్రతల పర్యవేక్షణ, అల్లర్లను అదుపు చేసేందుకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సహాయాన్నందిస్తుందన్నారు. సిద్దిపేట సీపీ అనురాధ ఆదేశానుసారం సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో రాపిడ్ యాక్షన్ స్పోర్ట్స్ డిప్యూటీ కమాండెంట్ డీపీ బగేల్, ఇన్స్పెక్టర్‌లు హరిబాబు, మల్లేశ్వరరావు, దుబ్బాక సర్కిల్ పరిధిలోని దుబ్బాక ఎస్ఐ గంగరాజు, మిరుదొడ్డి ఎస్ఐ పర్శరామ్, భూంపల్లి ఎస్ఐ హరీష్‌లతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఆర్ఏఎఫ్ సిబ్బంది, ట్రైనీ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ హరి సింగ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా సిద్ధి భూపతి గౌడ్

నవతెలంగాణ-మిరుదొడ్డి



గౌడ జన హక్కుల పోరా సమితి మిరుదొడ్డి మండల అధ్యక్షుడిగా సిద్ధి భూపతి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంటే గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఇవ్వడం సంతోషం వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల గౌడ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఆర్థిక రాజకీయ ఉద్యోగ ఉపాధి సామాజిక రంగ పట్ల గౌడ సంఘాలకు అనుకూలంగా పనిచేస్తూ వారి హక్కుల కోసం పనిచేస్తానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు గౌడ సంఘం సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పేరు స్వామి గౌడ్ చేతుల మీదుగా పత్రానందించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

టీజీసీటీఏ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా మరోసారి ఎంపికైన డాక్టర్ భవాని

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ కాలేజీ టీచర్ల అసోసియేషన్ (టీజీసీటీఏ) నాల్గవ సాధారణ ఎన్నికలు 2024-2026 గాను ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ క్లబ్ నందు నిర్వహించినట్లు సోమవారం స్థానికంగా కళాశాలలో ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి విచ్చేసిన అధ్యాపకుల ద్వారా జరిగిన ఎన్నికలలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగాధిపతిగా యన్ సీ సీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కెప్టెన్ డాక్టర్ మచ్చ భవాని రాష్ట్ర మహిళా కార్యదర్శిగా రెండవ సారి ఎన్నుకోబడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ ఈ విజయానికి సహకరించిన టీజీసీటీఏ మిత్రులకి అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థుల భవితవ్యానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిక్కత్ అంజుం, కళాశాల బృందం డాక్టర్ భవాని కి అభినందించారు.

బంజరను గ్రామపంచాయతీ చేయాలి

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని మర్మముల శివారు బంజర గ్రామాన్ని గ్రామపంచాయతీ చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు ఎంపీడీవో రామ్మోహన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని పార్టీల అభిప్రాయం అన్ని కుల సంఘాల అభిప్రాయం మేరకు ప్రభుత్వం బంజరను గ్రామపంచాయతీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల బీసీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ, మండల మాజీ కో ఆప్షన్ మేంబర్ ఎండి జిలాని,నాయకులు ఇప్ప నిషికాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్, వేచరేణి కనుకయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఇండ్ల చంద్రమౌళి, బంగ్లా సుధాకర్ రెడ్డి, మీస సత్యనారాయణ, జంగిల్ యాదగిరి ,చిగుళ్ల రాములు, దాకురి విద్యాసాగర్ రెడ్డి, పాల్గొన్నారు